తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి





## పాఠశాల అభివృద్ధికి సహకరించాలి

**నడిగూడెం, అక్టోబర్ 15 ప్రభాతవార్త**



పాఠశాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులతో పాటు తల్లిదండ్రులు కూడా సహకరించాలని సిరిపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శౌరి అన్నారు. శనివారం పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపుకు కృషి చేయాలన్నారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటుకు ముందుకు రావాలనా న్నరు. విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపేలా తల్లిదండ్రులు సహకరించాలన్నారు. ప్రత్యేకంగా పదవ తరగతి విద్యార్థులకు కొద్ది రోజుల్లో ప్రత్యేక తరగతులు ప్రారంభించనున్నందున వాటి నిర్వహణకు సహకరించాలన్నారు. పిల్లలను ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులకు హాజరయ్యేలా చూడలన్నారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మొక్కా లక్ష్మీవీణ భిక్షపతి, ఎంపిటిసి శెట్టి జ్యోతి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## మేజర్ కాలువలో పేరుకుపోయిన చెత్తను తొలగించాలి

**నడిగూడెం, అక్టోబర్ 15 ప్రభాతవార్త**



మండల పరిధిలోని 13-బి కోమరబండ మేజర్ కాలువలో పేరుకుపోయిన చెత్తను తొలగించాలని రైతులు కోరుతున్నారు. కొంత కాలంగా చెత్త పెరగడంతో కాలువ చివరి భూములకు నీరందని పరిస్థితి నెలకొందన్నారు. మేజర్ కాలువ కింద 2500 ఎకరాలు సాగు అవుతున్నాయి. రామాపురం, ఎఖ్లాస్‌ఖాన్‌పేట, తెల్లబెల్లి, చాకిరాల తదితర గ్రామాల్లోని కాలువ చివరి భూములకు నీరందడం లేదని రైతులు వాపోతున్నారు. వర్షాలు కురుస్తుండడంతో పిచ్చి మొక్కలు విపరీతంగా పెరుగుతూ నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుంది. ఈ క్రమంలో చివరి భూములకు నీరందడం లేదని వాపోతున్నారు. కాలువలో పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## అబ్దుల్ కలాం జీవితం విద్యార్థులకు స్ఫూర్తిదాయకం

**హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 15॥**



దేశాన్ని శాస్త్ర సాంకేతిక పరిశోధనల రంగాల్లో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిపిన ఏపీజే అబ్దుల్ కలాం జీవితం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని చల్మారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసా వెంకన్న అన్నారు. శనివారం పాఠశాలలో అబ్దుల్ కలాం 91వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కలాం భారత సైతన్యం కోసం చిన్న హెలికాప్టర్ తయారు చేయడం ద్వారా తన వృత్తిని ప్రారంభించాడని ప్రఖ్యాత హృద్రోగ వైదయ నిపుణులు సోమరాజుతో కలిసి సంయుక్తంగా స్టంట్‌ను అభివృద్ధి చేశారన్నారు. గ్రామీణ ప్రాంతిల్లో వైద్య సేవలు అందించడంలో సహాయకారిగా ఉండేందుకు ఒక ట్యాబ్లెట్ కంప్యూటర్‌ను తయారు చేశారని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పల్‌రెడ్డి నిర్మల, మందా సైదులురావుగౌతమ్, తుమ్మకొమ్మ రామకృష్ణ, వద్యా సునిత, గార్లపాటి శ్యామలాదేవి, తీగల మల్లీఖార్జున్, కొరేపాక చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి జగదీష్‌రెడ్డి నాయకత్వంలో పనిచేస్తాం

**చిట్యాల, అక్టోబర్ 15 ప్రభాతవార్త** భువనగిరి మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్ టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన సందర్భంగా తాము జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డితో కలిసి పనిచేస్తామని టిఆర్ఎస్ నాయకులు కూనూరు సంజయ్‌దాస్ గౌడ్ తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రధాత, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి నాయకత్వంతో టిఆర్ఎస్ పార్టీలో కెసిఆర్, టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మార్గదర్శకత్వంలో పనిచేస్తామని ప్రకటించారు. మునుగోడులో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిదే విజయమని ధీమా వ్యక్తం చేశారు.

## వీరాచారికి ఆర్థిక సహాయం చేసిన శ్రీకాంత్‌రాజు

**తిరుమలగిరి అక్టోబర్ 15 ప్రభాతవార్త**



తిరుమలగిరి మున్సిపాల్టీకి చెందిన విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కంచర్ల వీరాచారికి ఆరాధ్య ఫౌండేషన్ చైర్మ న్ వాణి శ్రీకాంత్‌రాజు శనివారం రూ.10 వేల ఆర్థిక సహాయ ం అందజేశారు. అనారోగ్యానికి గురైన వీరాచారి కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న శ్రీకాంత్‌రాజు పరామర్శించి ఆర్థిక సహాయం చేసి ఎల్లవేళలా అండగా ఉం టానని మనోధైర్యాన్ని కల్పి ంచారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మార్కెట్ చైర్మన్‌కు పలువురు శుభాకాంక్షలు

**తిరుమలగిరి అక్టోబర్ 15 ప్రభాతవార్త**



తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతనంగా ఎన్నికైన మార్కెట్ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌లకు శనివారం మాలీపురం టిఆర్ఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. కొమ్మినేని స్రవంతి సతీష్‌లను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో తిరుమలగిరి యాదగిరి, సురేష్, వీరన్న, రాములు, సురేందర్, శ్రీను, శేషగిరి, సోమన్న, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరి ఏపిఎంగా ఆనంద్

**తిరుమలగిరి అక్టోబర్ 15 ప్రభాతవార్త** తిరుమలగిరి ఐకెపి నూతన ఏపిఎంగా ఆనంద్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన నర్సయ్యగౌడ్ తుంగతుర్తికి బదిలీపై వెళ్లారు. ఏపిఎం ఆనంద్ మాట్లాడుతూ అందరి సహకారంతో మహిళ సంఘాలను బలోపేతం చేస్తానని తెలిపారు.

## వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎంపిపి

**తిరుమలగిరి అక్టోబర్ 15 ప్రభాతవార్త**



తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాటర్ ప్లాంట్‌ను ఎంపిపి నెమరుగొముల స్నేహలత, గ్రామ సర్పంచ్ నెమరుగొముల శాతవాహనరావులు ప్రారంభించారు. పాఠశాలలో విద్యార్థు లకు మంచినీటి సౌకర్యం కొరకు పెసర సురేందర్‌రెడ్డి రూ.10 వేలు, మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షుడు రామాంజనే యులు రూ.5 వేలు, పాఠశాల పూర్వ విద్యార్థులు ముక్కెర మహేష్, వెంకన్న, వినోద్, ఎల్లంల మహేష్, ఈరేటి మహేష్‌లు రూ.5 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. విద్యార్థుల దాహాన్ని తీర్చడానికి ఆర్థిక సహాయ ం అందించిన వారిని గ్రామ సర్పంచ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి యాకూబ్‌రెడ్డి, రైతు కోఆర్డినేటర్ గోపాల్‌రెడ్డి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దారవత్ వెంకటి, ప్రాథమిక పాఠశాల బిసి కాలనీ ప్రధానోపధ్యాయులు అశోక్‌రెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు**



**నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 15 ప్రభాతవార్త** ప్రతి ఒక్కరు చేతులను పరిశుభ్రంగా చేసుకొని ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు అన్నారు. అంతర్జాతీయ చేతుల పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా శనివారం నేరేడుచర్ల మున్సిపల్ కార్యాలయంలో చేతుల పరిశుభ్రతపై అవగాహన కల్పి ంచారు. ఆహారంతినే ముందు చేతులను శుభ్రపరుచుకోవడం మరిచిపోవద్దని, చేతులను పరిశుభ్రం చేసుకుంటే ఎలాంటి అనారోగ్యాలకు గురికారని, సంపూర్ణ ఆరోగ్యంతో ఉండవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది వీరారెడ్డి, సైదులు, వార్డుల అధికారులు, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చి కుక్కల పట్టివేత

**నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 15 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో స్వైర విహారం చేస్తున్న పిచ్చికుక్కల బెడదను నివారించేందుకు శనివారం చర్యలు చేపట్టారు. నేరేడుచర్లలోని పలు వీధుల్లో పిచ్చికుక్కలు విచ్చలవిడిగా సంచరిస్తూ మనుషులను, జంతువులను గా యపరుస్తున్నాయి. స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు అధికారులు ఆం ధ్రప్రదేశ్ రాష్ట్రం చిత్తూరు జిల్లాకు చెందిన వేటగాళ్లను రప్పించి వీధుల్లో తిరుగుతున్న 70 కుక్కలను బంధించి ప్రత్యేక వాహనంలో అటవీ ప్రాంతానికి తరలించారు.

## వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరి

**హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 15 ప్రభాతవార్త**



ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ పర్యావరణ ఇంజనీర్ రాజశేఖర్‌గౌడ్ అన్నారు. అంతర్జాతీయ చేతుల పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా శనివారం మున్సిపల్ కార్యాలయంలో ఆర్పీ, సీఎల్ఆర్‌పిలతో కలిసి చేతులను శుభ్రపరుచుకునే విధానంపై అవగాహన కల్పించారు. సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు దుర్గ, రమణ, ఆదిలక్ష్మి, నాగమణి, విజయలక్ష్మి, సీఎల్ఆర్పీలు, మహిళలు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**చిట్యాల, అక్టోబర్ 15 ప్రభాతవార్త** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డుకు చెందిన టిఆర్ఎస్ నాయకులు గండమల్ల శంకర్ మాతృమూర్తి గడమల్ల ముత్తమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పార్థీవ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి, బిజెపి జిల్లా నాయకులు అశోక్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాస్, పలువురు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## దాబాల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**చిట్యాల, అక్టోబర్ 15 ప్రభాతవార్త** చిట్యాల పరిధిలోని జాతీయ రహదారిపై ఉన్న దాబాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని దాబా యజమానులకు నార్కెట్‌పల్లి సిఐ కె. శివరాంరెడ్డి పలు సూచనలు చేశారు. శనివారం చిట్యాల సర్కిల్ కార్యాలయంలో చిట్యాల, నార్కెట్‌పల్లి ఎస్ఐలతో కలిసి రెండు మండలాల్లో గల దాబా, హోటల్ యజమానులందరిని పిలిచి వారికి తగిన సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇట్టి విషయంలో వారికి, వారి హోటల్స్ వద్ద 10 సిసి కెమెరాలు, బారికేడ్లు పెట్టుకోవాలని, పార్కింగ్ కూడా చూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ హోటల్స్‌లో మద్యపానం అనుమతించరాదని, హోటల్స్ వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని అందరికీ సూచనలిచ్చారు. సూచనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సహాయ కార్యదర్శిగా మంద పద్మారెడ్డి

**తిరుమలగిరి అక్టోబర్ 15 ప్రభాతవార్త** ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా సహాయ కార్యదర్శిగా మంద పద్మారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక య్యారని తెలిపారు. పద్మారెడ్డి శనివారం విలేకరులతో మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించ డానికి కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన అధ్యక్షులు గొట్టిపర్తి సుదర్శన్‌రావు, కార్యదర్శి పన్నా రి నర్సయ్య, కౌన్సిలర్ కాకి వెంకటరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## మోటార్లకు మీటర్లు పెట్టే ఆలోచన విరమించుకోవాలి

**హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 15 ప్రభాతవార్త**



కేంద్రంలో ప్రభుత్వం వ్యవసాయ మోటార్లకు విద్యుత్ మీటర్లు పెట్టే ...ఆలోచనను విరమించుకోవాలని రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. శనివారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగినరైతు సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. లక్షలోపు వ్యవసాయ రుణాలను వడ్డీతో సహా మాఫీ చేయాలని, బ్యాంకుల ద్వారా రైతులకు రుణాలు అందించాలని, పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, పెరిగిన పెట్రోల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలన్నారు. అనంతరం హుజూర్‌నగర్ పట్టణ రైతు సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎను న్నకున్నారు. పట్టణ రైతు సంఘం అధ్యక్షునిగా పాశం వీరబాబు, కార్య దర్శిగా రేపాకుల మురళితోపాటు మరో 11 మందిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రైతు సంఘం నా యకులు నాగారపు పాండు, దుగ్గి బ్రహ్మం, పల్లా వెంకటరెడ్డి, శ్రీలం శ్రీను, వట్టెపు సైదులు యోనా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవెంకటేశ్వరుని పల్లకీ సేవలు

**మేళ్ళచెరువు అక్టోబర్ 15 ప్రభాతవార్త** స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా పల్లకీసేవలు, సహస్రనామ అర్చనలు, పారాయణములు, పంచామృతాభిషేకములు, సప్త హారతులు, భజనలు, గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నరగిరినాధుని లక్ష్మీనర్సింహాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## చేతులు కడుక్కుని వ్యాధులను దూరం చేసుకోవాలి

**కోదాడ టౌన్, అక్టోబర్ 15 ప్రభాతవార్త**



ప్రజలంతా ప్రతి ఒక్కరు ప్రతి రోజూ సబ్బుతో చేతులు కడుక్కోవడం ద్వారా 80 శాతం రోగాలను తగ్గించుకోవచ్చని మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. శనివారం గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ చేతులను శు భ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. వ్యాధుల నివారణకు సబ్బుతో చేతులు కడుక్కోవడం గురించి అవగాహన పెంచడం దినోత్సవ ముఖ్య లక్ష్యమన్నారు. ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా 35 లక్షల మంది చిన్న పిల్లలు డయేరియా, నిమోనియా వంటి వ్యాధులతో చనిపోతున్నారని, దీనిని అరికట్టడానికే సబ్బుతో చేతులు కడగడం అనే దినోత్సవాన్ని ప్రారంభించారన్నారు. మనం ఆరోగ్యంగా ఉండాలంటే ముందు మన చేతులుల పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్ తిపిరిశెట్టి సుశీల రాజు, మాజీ కౌన్సిలర్ వనపర్తి సోమమ్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పెరిక యాదగిరి, మున్సిపల్ అధికారులు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి యువత అబ్దుల్ కలాం ఆశయాలను సాధించాలి

**కోదాడ రూరల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త**



దేశం గర్వించదగిన మహోన్నత వ్యక్తి డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం అని ఎంపిపి చింతా కవితా రాధారెడ్డి అన్నారు. శనివారం కలాం జయంతిని పురస్కరించుకుని కిట్స్ కళాశాల యాజమాన్యం, విజయీభవ ట్రస్టు ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ పార్కులో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించి తన మేధస్సుతో శాస్త్రవేత్తగా రాణించి మిస్సైల్ మ్యాన్‌గా పేరొంది భారతదేశాన్ని శాస్త్ర సాంకేతిక రంగాల్లో ముందుంచిన వ్యక్తి కలాం అన్నారు. రాష్ట్రపతిగా ఎదిగి అన్ని వర్గాల ప్రజల మన్ననలను అందుకుని ప్రపంచ వ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్న గొప్ప వ్యక్తి డాక్టర్ అబ్దుల్ కలాం అని అన్నారు. విద్యార్థులు యువతరానికి స్ఫూర్తి ప్రధాత అని కొనియాడారు. నేటి యువత వారి ఆశయాల సాధన కొరకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బుర్ర సుధారాణి పుల్లారెడ్డి, శ్రీరామకవచం వెంకటేశ్వర్లు, భరతారావు, రావెళ్ల సీతారామయ్య, కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ, గాధంశెట్టి శ్రీనివాసరావు, చారుగండ్ల గుడుగుంట్ల సాయి, బత్తుల ఉపేందర్, లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యల పరిష్కారానికి కృషి

**నడిగూడెం, అక్టోబర్ 15 ప్రభాతవార్త** రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన మండల రైతు సంఘం అధ్యక్షుడు ఏనుగుల వీరాంజనేయులు, ప్రధాన కార్యదర్శి బీరవల్లి సుధాకర్‌రెడ్డి అన్నారు. జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు బుర్రి శ్రీరాములు వారిని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. వానాకాలం ధాన్యం చేతికొచ్చే సమయం ఆసన్నమైనందున ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరారు. ధాన్యానికి మద్దతు ధర కల్పించాలన్నారు. 13 మంది సభ్యులతో మండల రైతు సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

## మందులు పిచికారీ చేసినా అదుపులోకి రాని తెగుళ్లు

**నడిగూడెం, అక్టోబర్ 15 ప్రభాతవార్త** వర్షాలు కురుస్తుండడంతో తెగుళ్ల నివారణకు వరి పైర్లకు మందులను పిచికారీ చేసినా ప్రయోజనం లేకుండా పోతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. రోజూ వర్షం కురుస్తుండడంతో మందులు పిచికారీ చేయగా ఫలితం ఉండడం లేదు. కనీసం ఒక్క రోజు వర్షం లేకుండా ఉంటే పిచికారీ చేసిన మందులకు తెగుళ్లు అదుపులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. మండలంలోని వరి పైర్లకు అగ్గి తెగులు, దోమపోటు, ఆకు ముడుత తెగులు సోకాయి. అధిక వర్షాలు, వాతావరణంలో మార్పుతో వరి పైర్లు తెగుళ్ల బారిన పడ్డాయి. మరో నెల రోజుల్లో వరి పైర్లు కోయనున్నారు. ఈ క్రమంలో తెగుళ్లు సోకడం సమస్యగా మారింది. వేల రూపాయలు పెట్టుబడి పెట్టి ఈ ఏడాది వానాకాలంలో రైతులు అదునులో వరి పైర్లు సాగు చేశారు. పంట చేతికొచ్చే సమయంలో తెగుళ్లు సోకిన ఫలితంగా పంట దిగుబడి తగ్గుతుందన్నారు. మండలంలోని రామాపురం, ఎఖ్లాస్‌ఖాన్‌పేట, తెల్లబెల్లి, చాకిరాల, శ్రీరంగాపురం, రత్నవరం తదితర గ్రామాల్లో వరి పైర్లు తెగుళ్ల బారిన పడ్డాయి. ఈ ఏడాది అధిక వర్షపాతం నమోదవడంతో తెగుళ్లు తీవ్రంగా సోకుతున్నాయి. రైతులు వ్యవసాయాధికారుల సూచనలు పాటిస్తున్నప్పటికీ ప్రయోజనం లేకుండా పోతుంది. పంట దిగుబడి తగ్గి పెట్టిన పెట్టుబడి కూడా పూడే పరిస్థితి లేకుండా పోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. అయినప్పటికీ తెగుళ్ల నివారణకు చర్యలు తీసుకుంటున్నారు.

## పోషకాహార ప్రమాణాలను కాపాడుట ప్రభుత్వాల విధి

**అనంతగిరి, అక్టోబర్ 15 ప్రభాతవార్త** పోషకాహార ప్రమాణాలను కాపాడుట ప్రభుత్వాల విధి అని సామాజిక ఆర్థిక విద్యావేత్త బడుగుల సైదులు అన్నారు. శనివారం ప్రపంచ ఆహార దినం సందర్భంగా ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ సురక్షితమైన పోషకాహారం ద్వారానే మెరుగైన ఆరోగ్యం ఏర్పడుతుందని తెలిపారు. ప్రపంచంలో అందరి ఆకలి తీర్చడం, పోషకాహార లోపం సమస్యలు తొలగించడమే ప్రపంచ ఆహార దినం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 47 ప్రకారం దేశంలో పోషకాహార ప్రమాణాలను కాపాడడం ప్రభుత్వాల విధి అని తెలియజేశారు. నేటికీ భారతదేశంలో 35 కోట్ల మంది ప్రజలు పోషకాహార లోపంతో ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇందులో 60 శాతం మంది మహిళలు, ఐదు సంవత్సరాలలోపు పిల్లలు తక్కువ బరువు సమస్యతో భాదపడుతున్నారన్నారు. ఆహార సమస్య వివిధ రూపాల్లో ఉందన్నారు. సమస్య నివారణకు ప్రజా పంపిణీ వ్యవస్థలో సమూల మార్పులు చేయాలన్నారు. ప్రభుత్వంతో పాటు ప్రతి ఒక్కరు అన్ని స్థాయిలలో జరిగే ఆహార వృధాను అరికట్టడానికి భాధ్యత వహించాలని, భావితరాలను దృష్టిలో ఉంచుకుని సురక్షితమైన పోషకాహారం అందరికీ లభించే విధంగా మెరుగైన ఆరోగ్య సమాజం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు స్వచ్ఛంధ సంస్థలు, మేధావులు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

## వికలాంగుల రాజకీయ రిజర్వేషన్లపై వైఖరిని స్పష్టం చేయాలి

**మునగాల, అక్టోబర్ 15 ప్రభాతవార్త**



వికలాంగ రాజకీయ రిజర్వేషన్లపై అన్ని పార్టీల వైఖరిని స్పష్టం చేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని కృష్ణానగర్‌లో ఏర్పాటు చేసిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు చట్టసభల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కోల్లూరి ఈదయ్యబాబు, సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు జూకంటి సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు పేర్ల సోమయ్య యాదవ్, రాష్ట్ర సీనియర్ నాయకులు లింగం రామలక్ష్మయ్య, జిల్లా కార్యదర్శి పిల్లుట్ల ఆదినారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి తమ్మనబోయిన వీరయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మున్న మధు యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు కొండా సైదులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం సీనియర్ నాయకుడి మృతికి సంతాపం

**మునగాల, అక్టోబర్ 15 ప్రభాతవార్త**



మండల పరిధిలోని నేలమర్రి గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు బచ్చలకూరి వెంకటనారాయణ శనివారం మృతి చెందారు. వెంకటనారాయణ మృతి పట్ల సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మల్లు నాగార్జునరెడ్డి మాట్లాడుతూ వెంకటనారాయణ మృతి సిపిఎం పార్టీకి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటన్నారు. గ్రామంలో ఎర్ర జెండా నాయకత్వంలో జరిగిన కూలీ, భూమి పోరాటాలు, ప్రజా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొనేవారన్నారు. కుటుంబ వారసత్వంతో పార్టీలో సభ్యుడిగా పనిచేస్తూ గ్రామపంచాయితీ వార్డు సభ్యుడిగా గెలిచి గ్రామాభివృద్ధికి కృషి చేశాడన్నారు. పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ పార్టీ ఎదుగుదల కోసం కృషి చేసిన వెంకటనారాయణ మృతి భాదాకరమని, వారి కుటుంబానికి సిపిఎం జిల్లా కమిటీ తరపున ప్రగాడ సంతాపం, సానుభూతి తెలిపారు. వెంకటనారాయణ ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బుర్రి శ్రీరాములు, ఎలుగూరి గోవిందు, కోట గోపి, జె. నర్సింహారావు, చిన్నపంగి నర్సయ్య, వీరబోయిన రవి, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, దేవరం వెంకటరెడ్డి, మామిడి సుందరయ్య, బచ్చలకూరి స్వరాజ్యం, సైదా, బట్టుపల్లి ఉపేందర్, మామిడి గోపయ్య, బట్టుపల్లి సుందరయ్య, కొంపల్లి కోటయ్య, సుధాకర్, రామ్‌చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం సేవలు చిరస్మరణీయం

**కనగల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త**





రాష్ట్రపతిగా దేశానికి అబ్దుల్ కలాం సేవలు చిరస్మరణీయమని జనయి త్రి ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు గాదె నర్సింహ అన్నారు. భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న అవార్డు గ్రహీత ఎపిజె అబ్దుల్ కలాం 91వ జయంతిని పురస్కరించుకుని శనివారం జిల్లా కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తమిళనాడు రాష్ట్రంలో ఒక నిరుపేద కుటుంబంలో జన్మించిన అబ్దుల్ కలాం భారత అణురంగంలో అత్యున్నత స్థాయికి చేరి అనేక సేవలు అందించిన గొప్ప శాస్త్రవేత్త అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సలహాదారులు జాజాల కృష్ణ, ఉపాధ్యక్షులు కంబాల శివలీల, కార్యవర్గ సభ్యులు ఎస్‌కె సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికి డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలి: బిఎల్ఎఫ్




**మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త** అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూమ్, సొంత స్థలం ఉన్న వారికి 5లక్షలు ఇవా ్వలని బహుజన లెప్ ్టఫ్రంట్ నల్లగొండ కమిటి పిలుపు మేరకు మిర్యాలగూడ అర్ ్డఓ కార్యాలయం ఎదుట శనివారం ధర్నా చేసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బిఎల్ఎఫ్ రాష్ట్ర కమిటి సభ్యులు వసు ్కల మట్టయ్య మాట్లాడుతూ తెలంగాణ సమాజంలో అర్హులైన వారికి డబుల్‌మెడ్‌రూమ్ ఇందు ్ల, దళితబంధు పథకం అమలు చేయాలన్నారు. బిసి,ఎస్‌సి,ఎస్‌టి, మైనార్టీ, అగ్రకుల పేదలతో కలిసి బహుజన ప్రజలు 93శాతం ఉన్నారని, రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులో పట్టించుకోవడం లేదన్నారు. 8ఏళ్ల నుండి రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అందకుండా పోయాయని, నష్టపోయిన వారిలో 60శాతం ప్రజలు బిసి, ఎంబిసి ప్రజలు ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఎఫ్ నాయకులు సైదమ్మ, గోపి, కాశీ, జ్యోతి, ఎల్లమ్మ, సోమయ్య, సైదమ్మ, కార్తిక్, బంగారి, లింగయ్య, వెంకటరత్నం, వాసు, జనార్థన్, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిసిల సమస్యలను పరిష ్కరించాలి: లింగంగౌడ్

**మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త** ప్రభుత్వం బిసి బంధును వెంటనే ప్రకటించాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. శనివారం అయన మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికలు జరుగుతున్నందున రాష్ట్ర జనాభాలో అధిక శాఖం జానాభా ఉన్న బిసిలకు ముఖ్యమంత్రి కెసిఆర్ వెంటనే బిసి బంధు పథకాన్ని ప్రకటించి ప్రతి కుటుంబానికి రూ.10లక్షల ఇవ్వాలని, లేనిపక్షంలో మునుగోడులో బిసిలు అగ్రహానికి గురవుతారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి దాదాపు 8ఏళ్లు అయినప్పటికీ నేటికి బిసిల జీవన విధానం, అర్థికస్థితులో ్ల మార్పు లేదన్నారు. ముఖ్యమంత్రి వెంటనే స ్పందించి బిసిల సమస్యలను పరిష ్కరించాలన్నారు.

# గీత కార్మికులంతా కదలిరండి

**పెన్ పహాడ్ అక్టోబర్ 15 ప్రభాతవార్త:** ఈ నెల 19న యాదగిరిగుట్ట లో నిర్వహించే గీతాకార్మికుల సింహ గర్జనకు ఇంటికో మనిషి ఊరుకో బండి చొప్పున గీత కార్మికులు కదలి వచ్చి జయప్రదం చెయ్యాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మడ్డి అంజిబాబు గీత కార్మికులకు పిలుపునిచ్చారు. తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర 3 వ మహాసభల సందర్భంగా మండలంలోని ధర్మపురం, అనాజిపురం, గ్రామాలలో వాల్ పోస్టర్ ను కరపత్రాన్ని శనివారం విడుదల చేసి మండల అధ్యక్షుడు పొడిశెట్టి సైదులు తో కలిసి ప్రచారం నిర్వహించి మాట్లాడారు, కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న గీతకార్మికులకు గీతన్న బంధు ప్రకటించి పది లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేయాలని, వృత్తికి ఉపయోగపడే విధంగా ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నారని వీరికి బడ్జెట్లో 5 వేల కోట్ల రూపాయలు కేటాయించి సొసైటీలకు భూమి, కల్లు కు మార్కెట్, నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలని అన్నారు. పెన్షన్ 5 వేలకు, ఎక్స్ గ్రేషియా పది లక్షలకు పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అబ్బగాని కాశయ్య, మండల కమిటీ సభ్యులు మేకపోతుల రాందాస్, గుండు ఉప్పలయ్య, గోపగాని వెంకన్న, మామిడి వెంకన్న, పందిరి సైదులు, శేనగాని రాంబాబు, బోడ పరశురాములు, బోడ సైదులు, గునగుంట్ల సైదులు, తండ బుచ్చిబాబు, మోకచర్ల పిచ్చయ్య, నెమ్మని రామ్మూర్తి, లింగయ్య, దింతగాని వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు ప్రజాప్రతినిధులు పని చేయాలి

**తుంగతుర్తి, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంగా పనిచేసినప్పుడు గ్రామాల అభివృద్ధి చెందుతాయని జిల్లా పరిషత్ చైర్పర్సన్ దీపిక యుగంధర్ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గుండె గాని కవిత రాములు గౌడ్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు చర్చించడం కోసమే సమావేశం ఏర్పాటు చేశామని దీన్ని ప్రజాప్రతినిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ గ్రామాలలో గతంలో విద్యుత్తు కలెక్షన్ నుండి ఆ తర్వాత తొలగించిన తదుపరి కూడా వేలకు వేలు విద్యుత్ బిల్లు రావడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దీనిపై విచారణ చేపట్టి గృహ వినియోగదారులకు మేలు జరిగేలా చూడాలని సభ్యులు సభ దృష్టికి తీసుకురావడంతో సంబంధిత విద్యుత్ శాఖ ఏఈని విచారణ చేపట్టాలన్నారు గ్రామాలలో బడి ఈడు పిల్లలందరూ పాఠశాలల లో ఉండే విధంగా అధికారులు ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు. స్థానిక కేజీబీవీ పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను నియమించడానికి సంబంధిత పాఠశాల ప్రిన్సిపాల్ డబ్బులు డిమాండ్ చేసిందని సభ్యులు ఆరోపించడంతో సంబంధిత ప్రిన్సిపాల్ పై జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు ధనవంతు కృషి చేస్తానన్నారు. రావులపల్లి చెరువు కట్టపై నీళ్ల అధికమై బుధమయంగా మారిందని వెంటనే మరమ్మతులు చేపట్టాలని సభ్యుడు తీసుకొచ్చారు ఈ సమావేశంలో ఎంపీడీవో భీమ్ సింగ్ నాయక్ వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం వివిధ శాఖల అధికారులు సర్పంచులు ఎంపీటీసీ లు పాల్గొన్నారు.

## కోర్టు స్థలాన్ని ఆక్రమించాలని ప్రయత్నించే వారిపై చర్యలు తీసుకోవాలి

**– బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపర్తి జ్ఞాన సుందర్**

**తుంగతుర్తి, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** కోర్టు స్థలాన్ని ఆక్రమించడం కోసం స్థలంలో నాటిన కనీలను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపర్తి జ్ఞానసుందర్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవన నిర్మాణానికి ప్రభుత్వం 199లో 3 ఎకరముల 10 గుంటల ప్రభుత్వ స్థలం కేటాయించిందని, ఇట్టి భూమిని ప్రభుత్వం వారు కోర్టు వారికి స్వాధీనం చేశారు అన్నారు. ప్రభుత్వం చూపించిన హద్దులతో కోర్టు వారు కనీలతో హద్దులు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, కానీ ఇటీవల కొంతమంది దుండగులు కోర్టు కోసం కేటాయించిన భూమిని ఆక్రమణ చేయుట కోసం ప్రయత్నం చేసి కడీలను విరగ్గొట్టి కాంచన తొలగించడం జరిగిందని అన్నారు. అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ కారింగుల వెంకటేశ్వర్లు ఫూల్ సింగ్ సతీష్ రవికుమార్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా కేతిరెడ్డి రవీందర్ రెడ్డి

**తుంగతుర్తి, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామానికి చెందిన కేతిరెడ్డి రవీందర్ రెడ్డి రాష్ట్ర కౌన్సిలర్ గా ఒరుగంటి సత్యనారాయణలు ఎన్నిక అయినట్లు రిటైర్డ్ ఉద్యోగుల మండల శాఖ అధ్యక్షులు పోలవరపు సంతోష్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సూర్యాపేటలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కౌన్సిల్ సమావేశంలో ఈ మేరకు వారిని ఎన్నుకున్నట్లు తెలిపారు. వీరి ఎంపిక పట్ల రిటైర్డ్ ఉద్యోగులు లక్ష్మారెడ్డి ,సంపత్ రావు, లక్ష్మమ్మ, లలిత, దాసు, ఉపేందర్, జిల్లా నాయకులు యాదగిరి ,సుధాకర్ రెడ్డి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తితో ముందుకు పోవాలి

**తుంగతుర్తి, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** మాజీ దివంగత రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని డీజీఆర్ఎం కాలేజీ ప్రిన్సిపాల్ తన్నీరు రామ్మూర్తి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ని డీజీఆర్ఎం డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏపీజే అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఆయన దేశం కోసం చేసిన సేవలు మరువలేనివని అన్నారు. శాస్త్రవేత్తగా రాష్ట్రపతిగా దేశానికి ఎనలేని సేవలు అందించాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఓంకార్, బండి కిరణ్ తో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

## గొంగిడి దంపతులపై నిరాధారణ ఆరోపణలను తీవ్ర స్థాయిలో ఖండించిన చైర్మన్ వస్పరి శంకరయ్య

**ఆలేరు టౌన్, అక్టోబర్ 15, ప్రభాతవార్త:**

గొంగిడి దంపతులపై నిరాదరణ ఆరోపణలను చేయడం సరికాదన్నారు ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆలేరు రహదారి బాంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ గత తెరాస చేరికలు కార్యక్రమం లో భాగం గా కర్రే వెంకటయ్య రాజకీయాల అంశాలపై మాట్లాడాడ తప్పు వ్యక్తిగత దూషణలు చేయాలేదన్నారు. ఇక వ్యక్తిగత విషయాలకె వస్తే నీ వ్యక్తిగత విషయాలు బహిర్గతం చేస్తే 2014 లో ని ఆస్థులేంతా ఇప్పుడు నీ ఆస్తులేంతా ఇంత తక్కువ కాలంలో ఇన్ని ఆస్తులు నీకు ఎలా వచ్చాయి. శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్పెక్ట్రా కంపెనీ కి 600 ఎకరాల భూమిని ప్లాట్ల రూపంలో డేవోలెప్మెంట్ చేసి ఇస్తానని చెప్పి 200 ఎకరాలే ఇచ్చింది వాస్తవం కాదా అనిన్నారు. నువ్వు చేసిన నిర్వాకంతోనే స్పెక్ట్రా కంపెనీ మూత పడే స్థాయికి చేరుకుందన్నారు. అమాయక ప్రజలను స్పెక్ట్రా ప్లాట్ల పేరిట మోసాలకు పాల్పడుతే మీ పార్టీ నాయకులే నిన్ను వ్యతిరేకించింది నిజంకాదాని అన్నారు. పలు మార్లు ప్రత్యేక విమానంలో గోవాకి వెళ్లి కాసినో ఆడలేదని స్వామివారి పాదాల వద్ద ప్రమాణం చేస్తావా? ఒకప్పుడు మారుతి 800 కారులో తిరిగే నీకు కోట్ల విలువ చేసే కార్లు ఎక్కడ నుండి వచ్చాయి అని అన్నారు. అనేక సందర్భాల్లో డబ్బులు లేక చెల్లని చెక్కులు ఇచ్చి దింగలా తప్పించుకున్న నీకు ప్రభుత్వ విప్ దంపతులను విమర్శించే నైతిక హక్కు లేదన్నారు.వేల కోట్లు ఖర్చు చేసి ముఖ్యమంత్రి కేసీఆర్ యాదాద్రి దేవస్థానం ను ప్రపంచ పటం లో లిఖించే విధంగా అభివృద్ధి చేశారని హితవు పలికారు. కేసీఆర్ దయా దాక్షతోనే రియల్ ఎస్ట్ వ్యాపారం చేసి కోట్లకు పడిగేతావనిన్నారు. అనునిత్యం కేసీఆర్ చిత్ర పటానికి మొక్కిన ఆయన రుణం తీర్చుకోలేవనిన్నారు. గొంగిడి దంపతులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్,గవ్వల నర్సింహులు,కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గిడి లక్ష్మణ్, జెల్లీ నర్సింహులు, పత్తి వెంకటేష్,కర్రే ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సంఘం మహాసభలను జయప్రదం చేయండి

**నాగారం అక్టోబర్ 15, ప్రభాతవార్త:** ఈ నెల 18వ తేదీన నాగారం మండల కేంద్రంలో జరుగు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కమిటీ సభ్యులు కడియం కుమార్ పిలుపునిచ్చారు .శనివారం మం డల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ భూసంస్కరణల చట్టం ,ఉపాధిహామీ ,వంటగ్యాస్ ధరల పెంపు, నిత్యావసర వస్తువుల ధరల పెంపు మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధా నాలపై పోరాడిందుకే మహాసభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అమరజీవి కామ్రేడ్ పుచ్చ లపల్లి సుందరయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని కార్మిక సంఘం ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని అని అన్నారు.

## హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**నల్లగొండ అర్బన్, అక్టోబర్15,( ప్రభాతవార్త:**

ప్రభుత్వ ,ప్రభుత్వ ఏతర సంస్థలలో ఎగుమతి దిగుమతి పనులు నిర్వహిస్తున్న హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ హాల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర గౌరవాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం దిడ్డి కొమురయ్య భవన్లో తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ నలగొండ పట్టణ మూడవ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మార్పులు చేస్తూ కార్పోరేట్లకు వత్తాసు పలుకుతూ కార్మికులను కట్టు బానిసలుగా చేయడానికి కుట్ర చేస్తుందని ఆరోపించారు ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. 2023లో కార్మిక సంఘాలన్నీ కలిసి చలో పార్లమెంటు ముట్టడి చేయడానికి కార్మిక సంఘాలన్నీ ఏకమవుతున్నాయని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో జరిగిన రైతు వ్యతిరేక చట్టాలకు రద్దు చేయాలని పోరాటంలో విజయం సాధించిన రైతాంగ స్ఫూర్తితో కార్మిక ,కర్షక మైత్రితో ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, హమాలీ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండంపల్లి సత్తయ్య మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థలలో పనిచేస్తున్న ఎఫ్సీఐ, బేవరేజెస్, ఎలక్ట్రిసిటీ స్టోర్, సివిల్ సప్లై, మార్కెట్ హమాలీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు, ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలీలకు పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, పెన్షన్ సౌకర్యం కల్పిస్తూ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు కార్మికులకు పనిలేని సమయాల్లో ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం తెలంగాణ అల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) నలగొండ పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తెలంగాణ అల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) జిల్లా కోశాధికారి సాగర్ల యాదయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎఫ్సీఐ, బేవరేజెస్, ఎలక్ట్రిసిటీ స్టోర్, బజార్, మార్కెట్, పట్టణంలోని వివిధ ట్రాన్స్పోర్ట్ హమాలీలు నకెరేకంటి సుందరయ్య, సల్ల యాదయ్య ,కత్తుల యాదయ్య, కాడింగ్ రవి ,కృష్ణయ్య, శ్రీరాములు ,వెంకన్న, యాదగిరి, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు. పట్టణ నూతన కమిటీ అధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య ఉపాధ్యక్షులు ఆవురేష్ మారయ్య సల్ల యాదయ్య కత్తుల యాదయ్య బోయపల్లి చంద్రమ్మ బుర్ర లింగస్వామి ప్రధాన కార్యదర్శి సాగర్ల యాదయ్యసహాయ కార్యదర్శి కాడింగు రవి పల్లె నగేష్ జేరిపోతుల సైదులు మాండ్ర శ్రీనివాస్ కోశాధికారి నకేరకంటి సుందరయ్య, ప్రచార కార్యదర్శి దిమ్మాటి యాదగిరి,కార్యవర్గ సభ్యులు ,ముత్తయ్య ,వెంకన్న ,శ్రీరాములు,అంజయ్య ,లింగయ్య ,సైదులు,శ్రీశైలం ,మారెమ్మ ,శంకర్ ,దనమ్మ,దుర్గమ్మ,లను ఎన్నుకున్నారు .

## చెక్ పోస్టులను తనిఖీ :జిల్లా ఎస్పీ రెమా రాజేశ్వరి

**నల్లగొండ అర్బన్, అక్టోబర్15, ప్రభాతవార్త:** ఉప ఎన్నికల నేపథ్యంలో శనివారం మునుగోడు సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గూడపూర్ చెక్ పోస్టును పరిశీలించి, దొమలపల్లి దగ్గర చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని చండూరు సి. ఐ అశోక్ రెడ్డి,యస్. ఐ సతీష్ రెడ్డి లను జిల్లా ఎస్పీ రెమా రాజేశ్వరి ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉప ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి మద్యం, డబ్బు సరఫరా కాకుండా పటిష్ట నిఘా ఏర్పాటు చేయడం జరిగిందనీ, చెక్ పోస్టులను వద్ద నియోజక వర్గంలోకి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. పోలీసు బృందాలు ముఖ్యమైన జంక్షన్లు, నియోజకవర్గంలోకి ప్రవేశించే ప్రదేశాలలో ఆశ్చర్యకరమైన డైనమిక్ తనిఖీలను నిర్వహిస్తున్నాయని, మొత్తం 104 గ్రామాలకు గాను క్లస్టర్ ఆఫ్ విలేజ్‌గా చేసుకొని ఆ యొక్క గ్రామానికో ఒక యస్. ఐ మరియు 10 మంది సిబ్బందిని నియమించడం జరిగిందనీ, వీరు 24ఖ7 పని చేస్తూ ఎలాంటి సంఘటనలు జరగకుండా నిఘా పెడుతున్నాం అని అన్నారు.

## రూ. 100 కోట్లతో ఆర్యవైశ్య కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయాలి



**చిట్యాల రూరల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం రూ.100 కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేయాల్సిందేనని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకై మండలంలోని వెలిమినేడు గ్రామ శివారులోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ఆయన శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వల్లూరి లక్ష్మీనర్సింహమూర్తి ఆయనకు వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులు పేరుకే పెద్ద కులానికి చెందిన వారని, ఎక్కువ శాతం మంది పేదవారు ఉన్నారని తెలిపారు. వీరిలో తెలివైన విద్యార్థుల ఉన్నత చదువులకు రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. తమకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేసి నిధులను కూడా కేటాయిస్తామని ఎన్నికలప్పుడు చెప్పిన హామీ నేటికీ నెరవేరలేదని వెంటనే అమలు చేయాలన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఆర్యవైశ్యుల అభివృద్ధికి చేసిందేమీ లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యామా దయాకర్, అదనపు ప్రధాన కార్యదర్శి లక్ష్మిశెట్టి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు తేరటుపల్లి హనుమంతు, అంబటి నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీకి ప్రశాంత్‌గౌడ్ రాజీనామా

**చిట్యాల రూరల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త**



టిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం మండల మాజీ ఉపాధ్యక్షుడు, తెలంగాణ ఉద్యమ నాయకులు ఉయ్యాల ప్రశాంత్‌గౌడ్ ఆ పార్టీ క్రియాశీల సభ్యత్వానికి శనివారం రాజీనామా చేశారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు సామాజికంగా,ఆర్థికంగా ఎదగాలనే ఆలోచనతో ముందుకు సాగుతూ నిత్యం ప్రజల్లో ఉండే నాయకుడు భువనగిరి మాజీ ఎంపి డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ టిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన నేపథ్యంలో ప్రశాంత్ గౌడ్ బూర నర్సయ్యగౌడ్ వెంట ఉండాలని నిర్ణయించుకుని రాజీనామా చేసినట్లు ప్రకటించారు. టిఆర్ఎస్ పార్టీకి 13 సంవత్సరాలుగా విధేయుడిగా ఉంటూ పార్టీ కోసం నిరంతరం కృషి చేశామని, తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించామన్నారు. 2012లో టిఆర్ఎస్ విద్యార్థి విభాగం మండల ఉపాధ్యక్షుడిగా, యువజన నాయకునిగా, గ్రామ, మండలంలో విద్యార్థి, యువకుల సమస్యల పరిష్కారానికి కృషి చేశానన్నారు. టిఆర్ఎస్‌లో బిసిలకు సరైన ప్రాధాన్యత లేకపోవడంతో ఆ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయనతో పాటు ఎలికట్టె గ్రామానికి చెందిన టిఆర్ఎస్ యువజన విభాగం గ్రామశాఖ అధ్యక్షుడు శవగోని మురళిగౌడ్ కూడా టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి, తన పదవికి రాజీనామా చేసినట్లు ప్రశాంత్ తెలిపారు.

# అబ్దుల్ కలామ్‌కు ఘన నివాళులు




**డిండి, అక్టోబర్ 15 ప్రభాతవార్త** మాజీ రాష్ట్రపతి,క్షిపతి శాస్త్రవేత్త, భారతరత్న డాక్టర్ ఎ.పి.జె.అబ్దుల్ కలామ్ జయంతి వేడుకలను శనివారం డిండి పట్టణంలోని దొంతినేని ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఈటూరి సుధీర్‌కుమార్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం మాట్లాడుతూ అబ్దుల్ కలాం నిస్వార్థ జీవిత విశేషాలను తెలియజేశారు. విద్యార్థులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని మంచి మార్గంలో పయనించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ అధికారులు వై.కృష్ణయ్య, ఎం.సంతోష్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## లెవీ బియ్యాన్ని త్వరితగతిన ఎఫ్‌సిఐకి పంపాలి



**డిండి, అక్టోబర్ 15 ప్రభాతవార్త** ధాన్యం ను సురక్షితంగా భద్రపర్చుకొని లెవీ బియ్యాన్ని త్వరితగతిన ఎఫ్‌సిఐకి పంపాలని పౌరసరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహశీల్దార్ మాచన రఘునందన్ సూచించారు. శనివారం ఆయన మండలంలోని చెరుకుపల్లిలో రైస్‌మిల్లులను తనిఖీ చేశారు.ధాన్యం ఎందుకు ఇలా దైన్యంగా ఉంది అని మిల్లర్ ను ప్రశ్నించారు. ప్రభుత్వం వడ్లు అప్పజెప్తే,ఇలాగే గాలికి, వానకు వడిలేస్తారా.. అని అడిగారు. భారత ఆహారసంస్థకు పంపాల్సిన లెవీ బియ్యంను తడిసిన వడ్లతో ఎలా పంపుతారు అని నిలదీశారు. మరోమారు సీఎంఆర్ వడ్లకు అనుమతి ఇచ్చే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

# ఆర్థిక సహాయం అందజేసిన కొండేటి

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త** నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన టివి 5 విలేఖరి ప్రజ్ఞాపురం వెంకన్న ఇటీవలి అనారోగ్యంతో అకస్మాత్తుగా మృతి చెందారు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి కొండేటి మల్లయ్య వారి కుటుంబ సభ్యులను కలిసి వెంకన్న మృతి పట్ల తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. శనివారం వారి నివాసానికి వెళ్ళి వెంకన్న చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.పిల్లలకు ధైర్యం చెబుతూ అన్ని వేళలా అందుబాటులో ఉంటామని కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారితో సహాయం చేస్తామని హామీ ఇచ్చారు.

# ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త** నార్కట్‌పల్లి శ్రీశ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవాయంలో శనివారం సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజార్చనలు అర్చకులు ఉత్తరపల్లి లక్ష్మినర్సింహ్మాచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఉదయాన్నే స్వామి వారి నిత్యకైంకర్యాల అనంతరం సింధూరాభిషేకం, ఆకుపూజ అనంతరం అర్చనలు జరిగినవి.ఆంజనేయస్వామి అనుగ్రహంతో అందరూ సుభిక్షంగా ఉండాలని ఆయన కోరారు.పూజా కార్యక్రమాలలో పసునూరి దయాకర్ గుప్తా, రమేశ్ గుప్త, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దగోని వెంకటయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

**చింతపల్లి అక్టోబర్ 15 ప్రభాతవార్త**





మాద్గుల గ్రామానికి చెందిన సిద్దగోని వెంకటయ్య గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడంతో విషయం తెలుసుకున్న పగడాల కనకయ్య ట్రస్ట్ చైర్మన్ పగడాల ముత్తు రంగారెడ్డి జిల్లా మాద్గుల గ్రామానికి వెళ్లి వారిని పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని ముత్తు ఆ కుటుంబానికి అందజేశారు. అదే గ్రామానికి చెందిన మరో యువకుడు గడ్డ అజయ్ మోటార్ బైక్‌పై వెళుతు ప్రమాదానికి గురికావడంతో అతనికి కూడా వైద్య ఖర్చుల కోసం రూ.10వేలను అజయ్‌కు అందజేశారు. వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా ఇరు కుటుంబా ల సభ్యులకు ఆర్థిక సహాయం చేసిన చైర్మన్ పగడాల ముత్తుకు కృతజ్ఞతలు తెలియజేశారు. వీరి వెంట మల్లేపల్లి సర్పంచ్ ప్రేమలత, కాసోజు కొండల్, పిట్టల కృష్ణ, ఫౌండేషన్ సభ్యులు పాపయ్య, బాషా, లక్ష్మణ్, మొగిలి కిషన్, రాజు, శ్రీను తదితరులున్నారు.

## కుర్మేడ్ స్కూల్ పిల్లలకు స్కూల్ బ్యాగులు పంపిణీ

**చింతపల్లి అక్టోబర్ 15 ప్రభాతవార్త**



చింతపల్లి మండలపరిధిలోని కుర్మేడ్ గ్రామానికి చెందిన స్వశక్తి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంపిపిఎస్ కుర్మేడ్ పాఠశాల విద్యార్థులకు టై, బెల్ట్, స్కూల్ బ్యాగులను పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా ముమ్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలతో పాఠశాల విద్యార్థులకు స్వశక్తి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవాకార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వశక్తి యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు యాచారపు యాదగిరి, ఉపాధ్యక్షులు సాయిరాం, ప్రధాన కార్యదర్శి యాట సత్యనారాయణ, సభ్యులు రౌతు శ్రీను, బుర్రి నరేష్, దండేట్కర్ నరేష్, వరా ్కల మురళి, నాగిళ్ల రమేష్, నాదిరి సత్యనారాయణ, కాటంరాజు, జడ కృష్ణ, శ్రీను, జంగయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ పగడాల లాలయ్య, విద్యారులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నేరేడుచర్ల మండలంలో భారీ వర్షం

**నేరేడుచర్లరూరల్ అక్టోబర్ 15 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మండలంలోని పలు గ్రామాలలో శనివారం ఉదయం కురిసిన భారీ వర్షంతో వరిపంట నేలకు ఒరిగిందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని బక్కయ్యగూడెం గ్రామానికి చెందిన కీతా వెం కటేశ్వర్లు, మరి కొంత మంది రైతుల వరి పంట నేల మట్టం కావడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గంటవారిగూడెం నుండి చిల్లేపల్లికి వెళ్ల రహదారిలోని లోలెవల్ కల్వర్టు పైనుండి వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది.రహదారి మొత్తం బురదమయంగా తయారైంది. బిటి రోడ్డు నిర్మాణం చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతునా ్నరు.

## ఘనంగా మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి

**నేరేడుచర్లరూరల్ అక్టోబర్ 15 ప్రభాతవార్త**



భారత రా ష్ట్రపతి, క్షిపణి శాస్త్రవేత్త స్వర్గీయ అబ్దుల్ కలాం జయంతిని నేరేడుచర్ల మండలంలోని దిర్సించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. భారతదేశాన్ని క్షిపణి సాంకేతిక పరిజ్ఞానంలో ప్రపంచంలోనే ఉన్నతస్థాయిని కల్పించారన్నారు., ఈ సందర్భంగా గ్లోబల్ హ్యాండ్ వాష్ నిర్వహించి చేతుల శుభ్రతపై విద్యార్థులకు అవగాహన కలి ్పంచారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఉపాధ్యాయులు శ్రీదేవి, శ్రీనివాసరావు, శ్రీనివాస్, విజయ్‌కుమార్, యాదగిరి, సఫియా, కృష్ణ తదితరులు పాల్గొన్నాను.

## తెలంగాణ ఉద్యమంలో ఎన్ఆర్ఐల పాత్ర అమోఘం

**మునుగోడు, అక్టోబర్ 15 ప్రభాతవార్త**



తెలంగాణ ఉద్యమంలో ఎన్ఆర్ఐల పాత్ర అభినందనీయమని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శనివారం టిఆర్ఎస్ యుకె విభాగం ఆధ్వర్యంలో రూపొందించిన గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ యుకె లండన్‌శాఖ తెలంగాణకు మద్దతుగా నిర్వహించిన కార్యక్రమాలు ఉద్యమానికి వెన్నుదన్నుగా నిలిచాయన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లోనూ వారి మద్దతు కీలకమేనన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో పరుగులు పెట్టిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంపై ప్రజల్లో పెరిగిన విశ్వాసానికి సప్త సముద్రాల ఆవల ఉన్న ఎన్ఆర్ఐలు మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగస్వామ్యం కావడం శుభసూచికమన్నారు. రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ అనిల్ కుర్మాచలం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు శానబోయిన రాజ్‌కుమార్, వల్లాల శ్రీనివాస్, ప్రవీణ్,సుభాష్, రావుల పృధ్వీ, స్థానిక నాయకులు నరేష్‌గౌడ్, రమేష్, కార్తీక్, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

**మునుగోడు, అక్టోబర్ 15 ప్రభాతవార్త**

చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర పవర్ లూమ్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల గోపాల్‌రావు పేర్కొన్నారు. శనివారం గట్టుప్పల్ మండల కేంద్రంలోని చేనేత కార్మికుల కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను వారు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు సమస్యలను వారి దృష్టికి తీసుకురాగా పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భీమగాని మహేష్, మల్లేష్, భీమగాని చంద్రశేఖర్, బావండ్ల ఆంజనేయులు, కొంగరి సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## చెక్‌పోస్టును పరిశీలించిన ఎలక్షన్ పోలీస్ అబ్జర్వర్

**మర్రిగూడ, అక్టోబర్ 15 ప్రభాతవార్త**



మండల పరిధిలోని ఖుదాభక్షుపల్లి గ్రామంలోని చెక్‌పోస్టును శనివారం ఎలక్షన్ పోలీస్ అబ్జర్వర్ మయాంక్ శ్రీ వాత్సవ్ పరిశీలించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల నేపథ్యంలో నిఘా చర్యలు పకడ్బందీగా నిర్వహిఽంచాలన్నారు. మద్యం, నగదు రవాణాను అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాలు ఎక్కడి నుండి ఎక్కడికి, ఏ విధంగా, ఎవరితో వెళ్తున్నాయో పూర్తి వివరాలు రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఆయన వెంట దేవరకొండ ఆర్డీవో గోపిరాంనాయక్, నాంపల్లి సిఐ విఠల్‌రెడ్డి, ఎస్ఐ సైదబాబు ఉన్నారు.

# గ్రూప్-I పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

**భువనగిరి, అక్టోబర్ 15 ప్రభాతవార్త :** ఈ నెల 16న నిర్వహించబడే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ గ్రూప్-1 పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ దీపక్ తివారి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఆయన రెవెన్యూ అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఫ్లయింగ్ స్కాడ్స్, లైసెన్సింగ్ ఆఫీసర్స్, జాయింట్ కస్టోడియన్ ఆఫీసర్లతో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఈ నెల 16న ఉదయం 10.30 నుండి 1 గంటల వరకు పరీక్ష నిర్వహించబడుతుందని, మొత్తం 13 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షకు సంబందించి హెల్ప్‌లైన్ నెం.9848026032 ఏర్పాటు చేయడం జరిగిందని బస్టాండ్, రైల్వే స్టేషన్‌లలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశామన్నారు. పరీక్షా హాలుకు హాల్ టికెట్‌తో పాటు పాస్‌పోర్ట్ కానీ, పాన్‌కార్డు కానీ, ఓటర్ ఐడి కానీ, ఆదార్ కార్డుకానీ, ఇతర ప్రభుత్వ గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి తప్పనిసరి తీసుకురావాలన్నారు. హాల్ టికెట్‌లో ఫోటో కనిపించని యడల ముద్రన కాకపోయినా మూడు



పాస్ ఫోటో సైజ్ ఫోటోలు గెజిటెడ్ ఆఫీసర్‌తో దృవీకరణ చేసుకుని పరీక్షకు హాజరు కావాలన్నారు. అభ్యర్థులు షూ, సాక్స్ ధరించరాదని కేవలం చెప్పులు మాత్రమే ధరించాలని, ఉదయం 8.30 నుండి అనుమతి కలదని, 10.15 తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా హాలుకు అనుమతించబడదని అన్నారు. పరీక్షా కేంద్రంలో వాటర్ బాటిల్ అనుమతించరని, పరీక్షా కేంద్రం వారే తాగునీటి సౌకర్యం కల్పిస్తారని, కంటి చూపు సమస్య ఉన్నవారికి మాత్రమే కళ్లజోడు అనుమతిస్తారని అన్నారు. హాల్ టికెట్ డౌన్‌లోడ్ కానీయడల టిఎస్పిఎస్సి వారి ప్రత్యేక కాల్ సెంటర్ నెం.040 23542185/23542187 ను సంప్రదించాలన్నారు. మొబైల్ ఫోన్, క్యాల్యుకులేటర్, చేతి గడియారాలు, హ్యాండ్ బ్యాగ్, బ్లూటూత్ డివైజెస్, పెన్‌డ్రైవ్‌లు, లాంగ్‌బుక్స్, తెల్లకాగితాలు అనుమతించబడవని అన్నారు. పరీక్ష కేవలం బ్లూ లేదా బ్యాక్ పెన్‌తో మాత్రమే బబ్లింగ్ చేయబడునని అన్నారు. పరీక్షా పత్రంలో 150 ప్రశ్నలు ఉన్నాయా లేదా సరిచూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి కార్పోరేషన్ ఈడి శ్యాంసుందర్, ఎస్సి సంక్షేమ అధికారి జైపాల్‌రెడ్డి, బిసి సంక్షేమ అధికారి యాదయ్య, చేనేత సహకార ఏడి విద్యాసాగర్, విద్యాశాఖ ఏడి.ప్రశాంత్‌రెడ్డి, కలెక్టర్ పరిపాలన అధికారి నాగేశ్వరాచారి, విద్యాశాఖ పరీక్షా విభాగం అసిస్టెంట్ కమీషనర్ రంగరాజన్, తహాశీల్దార్ అశోక్‌రెడ్డి, లైసెన్సింగ్ ఆఫీసర్ దశరథ, కలెక్టరేట్ సూరిండెంట్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అనురాగ్‌లో పిసిబి వర్క్‌షాప్

**అనంతగిరి, అక్టోబర్ 15 ప్రభాతవార్త**



స్థానిక అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్ విభాగానికి చెందిన ఫైనల్ ఇయర్ విద్యార్థులకు మినీ ప్రాజెక్టులో భాగంగా ఐఇటిఇ, మైక్రోలింగ్ ఫెరిఫరల్ కంట్రోల్స్ లిమిటెడ్ విజయవాడ వారి ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించే వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ గోవిందరావు, సిబ్బంది పాల్గొని శిక్షణ కల్పించారు. ఇందులో భాగంగా మొదటి రోజు థియరీ క్లాసులు, రెండవ రోజు లేబోరేటరీ నిర్వహణ, మూడవ రోజు ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు(పిసిబి) తయారీని నేర్పారు. ఈ పిసిబి తయారీలో భాగంగా షోల్డరింగ్, డ్రిల్లింగ్, ద్వారా కాంపోనెంట్ కూర్పు తదితరాలను నేర్పారు. కంపెనీ ఎండి గోవిందరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవి శివప్రసాద్‌రావు మాట్లాడుతూ చప్పట్ల ద్వారా లైట్లు వెలగడం, ఆరిపోవడం, పిసిబికి ఎల్ఇడి బల్బులను అమర్చడం ద్వారా టార్చిలైట్ తదితరాలను తయారు చేయగలమని చెప్పారు. ఈ వర్క్‌షాప్ ద్వారా ప్రతి విద్యార్థి మరిన్ని నూతన ఆవిష్కరణలను చేయాలని అందుకు తమ సృజనాత్మక ఆలోచనలను పదును పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి. శ్రీనివాసరావు, పిసిబి కోఆర్డినేటర్స్ వీరరాఘవరావు, ఎండి ఫరీద్, భోదన, భోదనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## తప్పుల తడకగా డబుల్ ఇండ్ల సర్వే

**నిరుపేదలను గుర్తించడంలో అధికారులు విఫలం**

**కోదాడ రూరల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త**



కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అర్హులైన పేదలందరికీ పక్కా ఇల్లు కట్టించామని 18వ వార్డు కౌన్సిలర్ కర్రి శివ సుబ్బారావు అన్నారు. శనివారం వార్డులో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ధరఖాస్తుల పరిశీలనలో భాగంగా మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేసిన వార్డు సభలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఎనిమిది సంవత్సరాల్లో నేటి వరకు ఒక్కరికి కూడా ఇల్లు మంజూరు చేయలేదని ఇప్పుడు పట్టణ శివారులోని బాలాజినగర్‌లో అరకొరగా నిర్మించిన ఇండ్లకు అనేక రకాల నిబంధనల పేరిట అర్హులైన పేదలను ధరఖాస్తు చేసుకోనివ్వకుండా జాబితా నుండి ఏరివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వార్డులో పేద ప్రజల కష్టాలు చూస్తే భాద కలుగుతుందన్నారు. అధికారులు అర్హులైన పేదల ఇళ్లకు వెళ్లి సర్వే చేయకుండా నిరుపేదలను గుర్తించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. అధికారులు మరలా సర్వే చేసి అర్హులైన పేదలకు ఇళ్ల కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు స్పెషల్ ఆఫీసర్ భవాని, కర్రి సుబ్బారావు, గురుమూర్తి, కొల్లూరి వీరయ్య, నాగేశ్వరరావు, శ్రీను, కంబాల ప్రసాద్, కంబాల రంగా తదితరులు పాల్గొన్నారు.

## జాబితాలో పేర్లు తొలగించారని ఒంటరి మహిళల ఆవేదన

**కోదాడ టౌన్, అక్టోబర్ 15 ప్రభాతవార్త**



డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కొరకు ధరఖాస్తు చేసుకున్న ఒంటరి మహిళల పేర్లు అధికారులు జాబితాలో నుండి తొలగించారని పలువురు ఒంటరి మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని పలు వార్డులలో డబుల్ బెడ్‌రూమ్ ధరఖాస్తుల పరిశీలనలో భాగంగా మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేసిన వార్డు సభలో ఆఫీసర్ల వద్ద తమ పేర్లు జాబితాలో లేకపోవడంతో ఇదేమిటని ప్రశ్నించగా ప్రభుత్వ నిబంధనల ప్రకారమే తాము ఒంటరి మహిళల పేర్లు, 60 సంవత్సరాలు దాటిన వారివి, కుమారులు ఉన్న వారివి తొలగించామని చెప్పడంతో వారు చేసేదేమీ లేక వెనుతిరిగారు. తాము అనేక ఏళ్లుగా కిరాయి ఇళ్లల్లో గడుపుతున్నామని తమకు తోడు నీడు ఎవరూ లేరని చస్తే ఎక్కడ వేసే దిక్కు కూడా లేదని తమను పట్టించుకునే వారే కరువయ్యారని కన్నీటి పర్యంతమయ్యారు. తాము డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం ఎదురు చూస్తున్నామని, ఎన్నోసార్లు వ్యయప్రయాసలకోర్చి ధరఖాస్తులు చేశామని, నిబంధనల పేరిట తమ పేర్లను తొలగించడం సరైంది కాదన్నారు.

## గ్రామీణ మహిళా దినోత్సవం

**భువనగిరి, అక్టోబర్ 15 ప్రభాతవార్త :**




యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సామర్థక శాఖ కార్యాయలంలో శనివారం గ్రామీణ మహిళా రైతు దినోత్సవం ఆజీవా మహిళా రైతు ఉత్పత్తిదారుల సంస్థ, దక్కన్ డెవలప్మెంట్ సౌజన్యంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యాదగిరిగుట్ట ఎంపిపి చీర శ్రీశైలం, రైతు సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ కొల్పుల అమరేందర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వి.కృష్ణలు హాజరై మాట్లాడారు. జిల్లాలో అమలవుతున్న రైతు సంక్షేమ పథకాలను వివరించారు. వ్యవసాయంతోపాటుగా కోళ్ల పెంపకం, డైరీ పరిశ్రమ, గొర్రెల మందలకు షెడ్స్ పథకాలను మహిళలకు వివరించారు. వ్యవసాయం కన్నా పాడి పరిశ్రమ లాభదాయకమని వివరించారు. మహిళా రైతులకు అక్టోబర్ 15న మహిళా రైతు దినోత్సవంగా ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో చెల్లేరు ఎంపిటిసి కొక్కలకొండ అరుణ, ఆజీవ సంస్థ చైర్‌పర్సన్ బుజ్జికి ఎల్లుబాబ్, గ్రామీ వికాస్ సంస్థ చైర్మన్ వి.స్వామి, మహిళా రైతులు పాల్గొన్నారు.

## నవంబర్ 12న లోక్ అదాలత్

**భువనగిరి టౌన్, అక్టోబర్ 15 ప్రభాతవార్త :**



నవంబర్ 12న లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బాల భాస్కర్ రావు తెలిపారు. శనివారం ఆయన జిల్లా పోలీస్ యంత్రాంగంతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ లోక్ అదాలత్‌లో రాజిపడదగు అన్నీ సివిల్, క్రిమినల్, బ్యాంక్ కేసులే కాకుండా వినియోగదారుల వ్యాజ్యాలను కూడా ప్రత్యేకించి పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మొదటి అదనపు న్యాయమూర్తి కె.మారుతి దేవి, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జ్ కె.దశరథ రామయ్య, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వర్‌రావు, భువనగిరి మరియు యాదగిరిగుట్ట ఏసిపిలు వెంకట్‌రెడ్డి, నర్సింహరెడ్డి, భువనగిరి సబ్‌జైలు పర్యవేక్షణాధికారి పూర్ణచందర్, లయజన్ ఆఫీసర్ శ్రీనివాస్, జిల్లా పోలీసు యంత్రాంగం పాల్గొన్నారు.

## పూర్ణగిరి లక్ష్మినర్సింహస్వామి దేవస్థానానికి విరాళాలు

**భువనగిరి, అక్టోబర్ 15 ప్రభాతవార్త :**



భువనగిరి మండలం నమాత్ పల్లి గ్రామంలో పూర్ణగిరి లక్ష్మినర్సింహస్వామి దేవస్థానం అభివృద్ధికి ఉపసర్పంచ్ బొబ్బల అంజిరెడ్డి కళావతి దంపతుల కుమారుడు నర్సిరెడ్డి స్వాతిలు రూ.1,00,116, టిఆర్ఎస్ నాయకులు చింతపంటి లింగం వరలక్ష్మి యాదవ్‌లు రూ.1,00,116 లను దేవస్థాన చైర్మన్ అతికం లక్ష్మినారాయణ గౌడ్, బత్తిని రాములు గౌడ్ సమక్షంలో టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బబ్బూరి రమేష్ గౌడ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు కంబాలపల్లి మంగమ్మ ఆంజనేయులు, జిట్టా చంద్రారెడ్డి, పబ్బతి జంగయ్య, సురుపంగ సత్తమ్మ, ఆలయ పూజారి పవన్‌కుమార్ శర్మ, వార్డు సభ్యులు సుధాకర్, వెంకటేస్, బత్తిని వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మాపై బురద చల్లొద్దు

**ఎటువంటి డబ్బులకు డిమాండ్ చేయలేదు**

**భువనగిరి టౌన్ , అక్టోబర్ 15 ప్రభాతవార్త :**



యాదాద్రి భువనగిరి జిల్లా అందరితో కలిసి బ్రతికే కుటుంబాలు మావని హిజ్రాల బతుకు గోరంగా ఉందని మేము ఎటువంటి డబ్బులకు డిమాండ్ చేయలేదని, మాపై బురద చల్లొద్దని కస్తూరి భువనగిరిలో ఏర్పాటు చేసిన సమావేశంలో పేర్కొంది. ప్రతీ గ్రామానికి వెళ్లిన తమ తోబుట్టువులుగా బావిస్తుంటారని వారికి కలిగిన తృణమో పనమో ఇచ్చి పంపుతుంటారే తప్ప దసర సందర్భంగా తాము దుకాణాల వద్దకు ఇంటికి కానీ వెళ్లిన వారికి నరదిష్టి తగలకుండా దీవిస్తూ ఉంటామని, తాము ఎవ్వరినీ ఇబ్బంది పెట్టే విధంగా ప్రవర్తించలేదని, ఇటీవల మోత్కూర్‌కు వెళితే కొందరు పనిగట్టుకుని తమపై అపనిందలు వేసి సోషల్ మీడియాలో వదంతులను సృష్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులను డిమాండ్ చేస్తున్నట్లు వచ్చిన వార్తలు పూర్తిగా నిరాదరనం అన్నారు.

## బందుమిత్రుల ఆత్మీయ సమ్మేళనం

**భువనగిరి టౌన్, అక్టోబర్ 15 ప్రభాతవార్త :**




స్థానిక పాత వివేరా హోటల్‌లో ఎస్సి న్యాయవాధులు యాదాద్రి భువనగిరి జిల్లా ఆద్వర్యంలో దసరా మిలాత్ నిర్వహించారు. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథులు హైకోర్టు బార్ అసోసియేషన్ కౌన్సిల్ మెంబర్ జయాకర్, రత్నం, ప్రొఫెసర్ మురళి, దర్శన్, బల్‌రాం, బట్టు రాంచంద్రయ్య, ప్రమీళ, బర్రె సుదర్శన్, వేముల అశోక్, ఎర్ర రేణుక, నాగారం సరిత, ఎన్.మొగులయ్య, గుండ్ల స్వామి, కిరణ్‌కుమార్, హైకోర్టు న్యాయవాధి తిరుపతి పాల్గొనగా సీనియర్ న్యాయవాధులు నాగారం అంజయ్య, చీదరకంటి సిద్దిరాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో గల న్యాయవాధులు, డాక్టర్లు, ప్రొఫెసర్లు, సంఘ సంస్కర్తలు, వివిద రంగాల్లో ప్రాముఖ్యత కలిగిన వారితో సమానంగా మన సమాజంలో మన ముందు ఉండాలన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం అనుసరిస్తూ ఉన్నత స్థానంలో ఉండాలన్నారు.

## స్వర్ణకారుల అభివృద్ధికి కృషి చేస్తా

**భువనగిరి, అక్టోబర్ 15 ప్రభాతవార్త :**




యాదాద్రి భువనగిరి జిల్లా స్వర్ణకార అద్యక్ష ఎన్నికల సందర్భంగా కొండపర్తి బాలచారి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణకార సంఘం సేవా కార్యక్రమం, ప్రతిష్టత, సమస్యల సాదనకై మండల సంఘాలను కలుపుకుని పరాష్కారానికి కృషి చేస్తానన్నారు. అమూల్యమైన ఓటును వేసి మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శిగా పోటీ చేస్తున్న కన్నెకంటి వెంకటాచారి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి రఘునాధ్, పాండురంగాచారి, దాసోజు శ్రీనివాసచారి, నర్సింహచారి, కృష్ణాచారి, వెల్దుర్తి శ్రీనాథ్, చొల్లేటి గోవర్ధనాచారి, దేవరకొండ నర్సింహచారి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**అడ్డగూడూర్, అక్టోబర్ 15 ప్రభాతవార్త :**



మండలంలోని కొండంపేట గ్రామానికి చెందిన బందెల మల్లయ్య అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ స్థితిగతులను తెలుసుకుని ఉమ్మడి నల్లగొండ జిల్లా టెలీకాం అడ్వైజరీ కమిటి సభ్యులు, టిపిసిసి రాష్ట్ర నాయకుల ఇటుకాల చిరంజీవి బందెల మల్లయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు అంత్యక్రియల నిమిత్తం రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చేడే మహేందర్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు సూరారం నవీన్, గ్రామశాఖ అధ్యక్షులు ఇటుకాల సుధాకర్, చిప్పలపల్లి పరుషరాములు, ఇటికాల స్వామి, వంగాల గిరి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్న పోలీసులు

**అడ్డగూడూర్, అక్టోబర్ 15 ప్రభాతవార్త :**



మండలంలోని కోటమంత్రి గ్రామంలో ఇక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ యాజమానిపై ఎస్సై జి.ఉదయ్‌కిరణ్ కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోటమర్తి గ్రామానికి చెందిన కొడారి వెంకన్న తండ్రి లింగయ్య అనే వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా తమయొక్క ట్రాక్టర్‌తో గ్రామ శివారులోని బిక్కేరు వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా సమాచారం మేరకు పోలీసులు ట్రాక్టర్‌ను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## దాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

**భూదాన్‌పోచంపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త :** మండల వ్యాప్తంగా గ్రామాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని తెలంగాణ రైతు సంఘం మండల కమిటి అధ్యక్షులు గూడూరు బుచ్చిరెడ్డి అన్నారు. గ్రామాల్లో 15 రోజుల క్రితం రైతులు దాన్యాన్ని కోసి మార్కెట్లకు తరలించారని ఎడతెరపు లేకుండా కురుస్తున్న వర్షాలకు దాన్యం తడిసే ప్రమాదం ఉందని, కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి వెంటనే తూకం వెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం రైతు సంఘం మండల మహాసభ సందర్భంగా నూతన రైతు సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రైతు సంఘం మండల అధ్యక్షులుగా గూడూరు బుచ్చిరెడ్డి, కార్యదర్శిగా కోట రాంచంద్రారెడ్డి, ఉపాధ్యక్షులుగా పురుశోత్తం, కమిటి సభ్యులుగా పురుశోత్తంరెడ్డి, చిన్నలచ్చి లింగస్వామి, కృష్ణారెడ్డి, పద్మారెడ్డి, బిక్షపతి, పగిళ్ల లింగారెడ్డిలను ఏకగ్రీవంగా ఎను న్నకున్నారు. ఈ కార్యక్రమంలో దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

## ఆటో ట్రాలీ యూనియన్ నూతన కమిటి ఎన్నిక

**భూదాన్‌పోచంపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త :** మండల ఆటో ట్రాలీ యూనియన్ నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా చింతల రామచంద్రం, అధ్యక్షులుగా బుగ్గ నాగేష్, ఉపాధ్యక్షులుగా కుక్క బిక్షపతి, మీసాల సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా చింతల శంకర్, సహాయ కార్యదర్శిగా గోదాసు నర్సింహ, కోశాధికారిగా పొనమోని బాలకృష్ణ, సభ్యులుగా పొనమోని కిరణ్, ఒంటెద్దు రమేష్, శ్యామల శివ, నర్సింహ, శ్రీకాంత్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సహదేవ్, రమేష్, బిక్షపతి, సాయిలు, కుమార్ ఉన్నారు.

## సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి

**-మిర్యాలగూడ షిటీమ్ ఎస్ఐ మోహన్‌బాబు**

**మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 15 ప్రభాతవార్త**



సోషల్ మీడియా వేధింపులు, సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని మిర్యాలగూడ షిటీమ్ ఎస్ఐ మోహన్‌బాబు అన్నారు. మహిళా భద్రత విభాగం అధికారిణి స్వాతిలక్రా అక్టోబర్ నెలను సైబర్ అవేర్నెస్ నెలగా ప్రకటించిన నేపద్యంలో జిల్లా ఎస్‌పి రెమా రాజేశ్వరి. నల్లగొండ షిటీమ్ ఇన్స్‌పెక్టర్ రాజశేఖర్‌గౌడ్‌ల అదేశాల మేరకు శనివారం పట్టణంలోని కెవిఎన్ బాలికల కళాశాలలో విద్యార్థినులకు సైబర్ నేరాలు, సోషల్‌మీడియాలో జరిగే మోసాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐలు మారయ్య, వెంకటరమణారెడ్డి, సిబ్బంది సైదులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ నేరాలపై అవగామన సదస్సు

**వలిగొండ, అక్టోబర్ 15 ప్రభాతవార్త :**




సైబర్ క్రైమ్ నేరాలపై షీటీం చౌటుప్పల్ ఆద్వర్యంలో శనివారం స్థానిక పవిత్రాత్మ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అలీముద్దిన్ మాట్లాడుతూ సమాజంలో మహిళల పట్ల జరుగుతున్న అగాయిత్యాలకు బాల కార్మిక నిర్మూలణకు అందరూ కృషి చేయాలన్నారు. ప్రస్తుతం ప్రతీ ఒక్కరూ సెల్ ఫోన్ వాడవలసిన సమయం ఏర్పడిందని, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, ఏ సమస్య, ప్రమాదం వచ్చినా 100 నెంబర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలపాలన్నారు. లైంగికంగా ఎవరైనా వేధించినా షీ టీంకు సమాచారం అందిస్తే వారికి కఠిన శిక్ష పడేటట్లు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, టీచర్లు నాగలక్ష్మి, బాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**వలిగొండ, అక్టోబర్ 15 ప్రభాతవార్త :** మండలంలోని మొగిలిపాక గ్రామంలో అనారోగ్యానికి గురైన మచ్చ అంజయ్యను పరామర్శించి రూ.5000 ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి సత్తిరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో పబ్బు ఎల్లయ్య, ముద్దసాని నర్సింహ, మొగిలిపాక పాపయ్య, దడిగె వెంకన్న, ఒక్కిర్తి బిక్షపతి, మొగిలిపాక నర్సింహ, జక్కుల మల్లేశ్, దడిగె ముత్యాలు, దడిగె నర్సింహ, జక్కుల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**వలిగొండ, అక్టోబర్ 15 ప్రభాతవార్త :**



మండలంలోని సంగెం గ్రామానికి చెందిన యువకులు పోచంపల్లి శివ అనారోగ్యంతో బాదపడుతూ మృతిచెందగా ఆదివారం జరిగిన అంత్యక్రియలకు డిసిసి అధ్యక్షులు కుంభం అనీల్‌కుమార్‌రెడ్డి సౌజన్యంతో సమకూర్చిన రూ.15 వేలను వైస్ ఎంపిపి బాతరాజు ఉమాబాల్‌నర్సింహ మరియు స్వతహాగా రూ.5000లను అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు జక్కుల అయిలయ్య, సీనియర్ నాయకులు బద్దం సంజీవరెడ్డి, మారంగూరు శంకర్, కృష్ణ, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు. ఫొటో

## ఛలో యాదగిరిగుట్టను జయప్రదం చేయాలి

**హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 15:**



ఈనెల 19వ తేదీన యాదగిరిగుట్టలో నిర్వహించే తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మూడవ రాష్ట్ర మహాసభ, భారీ ప్రదర్శనను జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు కాట్నం యాదగిరిగౌడ్ పిలుపునిచ్చారు. శనివారం అనుముల మండలం కొత్తపల్లి గ్రామంలో గ్రామ సొసైటీ సభ్యులతో కలిసి మహాసభల పోస్టర్లను అవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గీత కార్మికులకు సంబంధించి రాష్ట్ర కల్లుగీత కార్పోరేషన్‌కు ప్రభుత్వం 5వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని, గీతన్న బంధు ప్రకటించి ప్రతి కుటుంబానికి 10 లక్షలు ఇవ్వాలన్నారు. గౌడ యువతి, యువకులకు ఉపాధి కల్పించి, తాటి ఈత, ఖర్జూర మొక్కలను ఉచితంగా ఇచ్చి నీటి సౌకర్యం కల్పించాలన్నారు. మహాసభకు నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని కల్లుగీత కార్మిక సోదరులు, గౌడ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నర్సింగ్ సైదులుగౌడ్, బొడ్డు లక్ష్మి, నర్సింగ్ నాగయ్య, ఐతగోని రవి, బొడ్డు సైదులు, ఐతగోని శ్రీను, నరేందర్‌గౌడ్, బాలగోని మారమ్మ, బొడ్డు లక్ష్మమ్మ, బొడ్డు పార్వతమ్మ, తదితర కల్లుగీత సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి పాఠశాలలో ఉచిత నేత్ర శిబిరం

**హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 15:**




హాలియాలోని కృష్ణవేణి పాఠశాలలో ప్రముఖ నేత్ర వైద్యుడు, విజన్‌కంటి వైద్యశాల నిర్వహాకుడు డాక్టర్ సుదర్శన్ అధ్వర్యంలో శనివారం ఉచిత నేత్ర శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా పాఠశాలలోని సుమారు 250 మంది విద్యార్థులకు ఉచితంగా నేత్ర పరీక్షలను నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు నిమ్మల లక్ష్మారెడ్డి, కె.జలంధర్‌రెడ్డి, ఏ.వెంకట్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో భారీ వర్షం..జలమయమైన లోతట్టు ప్రాంతాలు

**మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 15 ప్రభాతవార్త**



మిర్యాలగూడ డివిజన్‌లో శనివారం భారీ వర్షం కురిసింది. తెల్లవారుజాము నుంచి మొదలైన వర్షం మధ్యాహ్నం వరకు కుండపోతగా కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయ్యాయి..రాకపోకలకు ప్రజలు, వాహనదారులు అసౌకర్యానికి గురయ్యారు. నల్లగొండ రోడ్డులోని రౌండ్ వీధి వెంకటేశ్వర థియేటర్‌తో పాటు ఖబరస్తాన్ వద్ద రోడ్డుపై భారీస్థాయిలో నీరు నిలిచింది. రోడ్లపై గుంటల్లో పలువురు ద్విచక్రవాహనదారులు అదుపు తప్పి గాయాలయ్యాయి. వరద నీటిని మిర్యాలగూడ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బిఎల్ఆర్ పరిశీలించారు. డివిజన్‌లో వర్షపాతం ఇలా: అనుముల 81.6, నిడమనూర్-37.4, త్రిపురారం-27.2, మాడుగులపల్లి-18.8, వేములపల్లి-20.2, మిర్యాలగూడ-25.2, దామరచర్ల-6.4, అడవిదేవులపల్లి-8.5, తిర్మలగిరి(సాగర్)-1.0, పెద్దవూర-22.4గా నమోదైనట్లు డిప్యూటి అధికారి తెలిపారు.

## ఐఐటి ర్యాంక్ సాధించిన గిరిజన విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే

**దేవరకొండ, అక్టోబర్ 15, ప్రభాతవార్త:**



దేవరకొండ మండలం శక్రుతండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న బండమీదితండా కు చెందిన సభావత్ ఉదయ్ కిరణ్ తండ్రి కొండలు ఐఐటి లో ఆల్ ఇండియా 69వ ర్యాంక్ సాధించినందుకు శనివారం దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ అభినందించారు, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐఐటీలో ర్యాంకు పొందడం కృషి పట్టుదలకు నిదర్శనమని కొనియాడారు, ప్రతి విద్యార్థి సాధించాలనే లక్ష్యంతో కష్టపడాలని ఆయన పిలుపునిచ్చారు, గిరిజన విద్యార్థులు ఉన్నత విద్యలో రాణించాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షుడు శిరం దాసు కృష్ణయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ కడారి తిరుపతయ్య, బొడ్డుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు,

## విద్యార్థులు భావితరాలకు ఆదర్శంగా నిలవాలి

**బీసీ గురుకుల ప్రిన్సిపాల్ రజిత**
**దేవరకొండ, అక్టోబర్ 15, ప్రభాతవార్త:**




నేటి విద్యార్థులు చదువుతోపాటు వివిధ రంగాల్లో ప్రతిభ కనబరుస్తూ భావితరాలకు ఆదర్శంగా నిలవాలని ప్రిన్సిపాల్ రజిత అన్నారు, శనివారం దేవరకొండ మండలం కొండ భీమనపల్లి పరిధిలో ఉన్న మహాత్మ జ్యోతిబా పూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలలో మూడు రోజులుగా కొనసాగుతున్న నల్లగొండ ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడాలు ముగింపు కార్యక్రమం సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఉపాధ్యాయులతో కలిసి బహుమతులు అందజేసి ఆమె మాట్లాడారు, విద్యార్థులు డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, వ్యాపారవేత్తలుగా తయారు కావాలని ఆకాంక్షించారు, మీ మేథస్సు సమాజాభివృద్ధికి ఉపయోగపడాలని సూచించారు, మూడు రోజులుగా నిర్వహించిన పోటీల్లో సుమారు 700 మంది విద్యార్థులు పాల్గొనడం అభినందనీయమన్నారు, ప్రతి విద్యార్థి జీవితంలో చదువుతోపాటు ఆటపాట లాంటి సంస్కృతి భాగం కావాలన్నారు, దీంతో విద్యార్థుల్లో నైపుణ్యం తో పాటు జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో ఏటిపి గోపాలకృష్ణ, క్రీడాల ఇన్చార్జి రామయ్య, జ్యోతి, గణేష్, వెంకటరమణ, భాస్కర్, సోమాస్జీర్, బ్రహ్మం, విజయలక్ష్మి ,సైదులు తదితరులు పాల్గొన్నారు,

## వృద్ధురాలిపై కోతుల దాడి

**కేతేపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త**



అడవుల్లో ఉండాల్సిన కోతులు ఊళ్లలోకి వస్తున్నాయి. రైతులు పంటలతో పాటు మనుషుల ప్రాణాలతో కూడా ఆడుకుంటున్నాయి. తాజాగా కేతేపల్లి గ్రామంలో జటంగి భిక్షమమ్మపై దాడి చేసి గాయపరిచాయి. కోతుల దాడిలో గాయపడిన వృద్ధురాలు ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. అయితే తమకు కోతులు ఇబ్బందిగా మారాయని కేతేపల్లి గ్రామవాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా కోతులను అడవికి తరిమికొట్టాలని పలువురు గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## వ్యక్తి అదృశ్యం - గాలింపు ముమ్మరం

**కోదాడ రూరల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త**

మండల పరిధిలోని రెడ్లకుంట గ్రామానికి చెందిన ఆత్కూరి సైదులు దుర్గామాత నిమజ్జనానికి వెళ్లి తిరిగి రాలేదు. దాంతో బంధువులు రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాధు చేశారు. దేవీ శరన్నవరాత్రుల అనంతరం నిమజ్జనానికి వెళ్లిన గ్రామస్తులు సరైన సమాధానం చెప్పనందున వారిపై అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మిస్టరీని చేధించేందుకు పోలీసులతో పాటు రెవిన్యూ అధికారులు సెర్చ్ టీమ్‌గా ఏర్పడి గాలింపు చేపట్టారు. రూరల్ ఎస్ఐ సాయి ప్రశాంత్, తహసీల్దార్ శ్రీనివాసశర్మ సిబ్బందితో కలిసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## విజయ్ విహార్ మినీ బుద్ధవనంని సందర్శించిన బౌద్ధ భిక్షువులు

**నాగార్జునసాగర్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:**

తెలంగాణ పర్యాటక అతిథి గృహం విజయ్ విహార్‌లో మినీ బుద్ధవనాన్ని శనివారం నాడు బెంగళూరు, సికింద్రాబాద్‌కు చెందిన మహాబోధి బుద్ధ విహార్‌కు చెందిన బౌద్ధ భిక్షువులు బుద్ధ దత్త, ఆయుపాల, సంఘపాల, సిద్ధార్థలు సందర్శించారు. ఇక్కడ ఉన్నటువంటి తార, గాంధార బుద్ధశిల్ప, ఫలకం, పంచ ముద్రలు తెలియజేసే బుద్ధుని శిలా విగ్రహాలు, బోధిసత్వ, పద్మపాల శిల్పాలతో పాటు స్తూపారాధన శిలాఫలకాలు గురించి బౌద్ధ నిపుణులు బౌద్ధ పరిశోధకులు డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి వివరించారు. ఈ సందర్భంగా బౌద్ధ భిక్షువులు మాట్లాడుతూ మినీ బుద్ధవనం మానసిక ప్రశాంతతా నిలయం అన్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జున, చిత్రకారుడు లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడులో బీజేపీకి డిపాజిట్ రాదు: కట్టా మల్లేష్‌గౌడ్

**వేములపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:**



మునుగోడు ఉప ఎన్నికల్లో సీపీఎం, సీపీఐ పార్టీలో బలపర్చిన టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి చేతిలో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఓడిపోయి బీజేపీకి డిపాజిట్ కూడా దక్కదని టీఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా మల్లేష్‌గౌడ్ అన్నారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు నేతృత్వంలో మునుగోడు నియోజకవర్గ పరధిలోని చౌటుప్పల్ మున్సిపాలిటీ 16వ వార్డు చెరుకుబావిలో శనివారం స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి కేసిఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి కారుగుర్తుకు ఓటు వేసి ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు కానుగుల వెంకటయ్య, షాదీఖాన చైరమ్మన్ ఖలీల్, యాదయ్య, కర్ర శ్రీనివాస్‌రెడ్డి, కత్తి కనకారెడ్డి, రాకేష్‌రెడ్డి, శ్రీశైలం, బాబు, సలీం, చంటి వేణు, యుగందర్, వల్లపుదాసు రవి, వెంకట్‌రెడ్డి, బొల్లెంపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చెక్ పోస్టులను తనిఖీ చేసిన జిల్లా ఎస్పి రెమా రాజేశ్వరీ

**నల్లగొండ టౌన్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:**



ఉప ఎన్నికల నేపథ్యంలో శనివారం మునుగోడు సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గూడపూర్ చెక్‌పోస్టును పరిశీలించి, దోమలపల్లి దగ్గర చెక్‌పోస్టు ఏర్పాటు చేయాలని సిఐ అశోక్‌రెడ్డి, ఎస్ఐ సతీష్‌రెడ్డిలను ఆదేశించిన జిల్లా ఎస్పి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉప ఎన్నికల నేపథ్యంలో ఏలాంటి మద్యం, డబ్బు సరఫరా కాకుండా పటిష్ట నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, చెక్‌పోస్టుల వద్ద నియోజకవర్గంలోకి వచ్చే ప్రతి వాహనం క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ బృందాలు ముఖ్యమైన జంక్షన్లు, నియోజకవర్గంలోకి ప్రవేశించే ప్రదేశాలలో ఆశ్చర్యకరమైన డైనమిక్ తనిఖీలను నిర్వహిస్తున్నాయని, మొత్తం 104 గ్రామాలకుగాను క్లస్టర్ ఆఫ్ విలేజ్‌గా చేసుకుని ఆ యొక్క గ్రామానికో ఒక ఎస్ఐ, 10మంది సిబ్బందిని నియమించడం జరిగిందని, వీరు 24/7 పనిచేస్తూ ఏలాంటి సంఘటనలు జరగకుండా నిఘా పెడుతున్నాం అని అన్నారు.

## క్షయవ్యాధి అంతానికి ప్రతి ఒక్కరూ పాటు పడాలి: రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావు

**నల్లగొండ టౌన్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:**




మహాత్మగాంధీ విశ్వవిద్యాలయం, జిల్లా క్షయ నివారణ సంస్థ, వైద్యశ్శాఖ, జిల్లా టిబిఫోరం సంయుక్త ఆధ్వర్యంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ డా.ఏసిహెచ్ పుల్లారావు అధ్యక్షతన జరిగిన అవగాహన కార్యక్రమంలో క్షయ నివారణకు ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నడుం బిగించాలని వక్తలు పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయ పరిధిలోని 160పైగా యూనిట్లలో ఈ అంశంపై క్షయ వ్యాధి నివారణ అంశంపై విధిగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు పూనుకుంటున్నట్లు రిజిస్ట్రార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ మద్దిలేటి, జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ కళ్యాణచక్రవర్తి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైస్‌ప్రెసిడెంట్ డాక్టర్ ఏసిహెచ్ పుల్లారావు, డాక్టర్ అలువాల రవి, డాక్టర్ అంజిరెడ్డి, డాక్టర్ సిహెచ్ శ్యాంసుందర్, మోత్కూరి శ్రీనివాస్, డాక్టర్ వై.ప్రశాంతి, డాక్టర్ జితేందర్, డాక్టర్ ప్రేమ్‌సాగర్, డాక్టర్ అనిత, టిబిఫోరం ప్రతినిధులు, ఉదయ్‌కుమార్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

**మఠంపల్లి అక్టోబర్ 15 ప్రభాతవార్త**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసిం హ స్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సిం హమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఎన్నిక నోటిఫికేషన్ జారీ

**చింతలపాలెం అక్టోబర్ 15 ప్రభాతవార్త**



రాష్ట్ర సహకార ఎన్నికల అధారీటి హైద్రాబాద్ మత్స్య పారిశ్రామిక కార్మిక సహకార సంఘం ఉత్తర్వుల మేరకు మండల పరిధిలోని కిష్టాపురం గ్రామ మత్స్య సహకార సంఘంకు ఎన్నిక నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని ఎన్నికల అధికారి షేక్ బడేసాబ్ అన్నారు. శనివారం మండలపరిధిలోని కిష్టాపురం గ్రామపంచాయితీ కార్యాలయంలో మత్స్యశాఖ ఎన్నికకు సంబంధించిన నోటీస్‌ను ఆ సంఘానికి అందించారు. ఈనెల 31న రహస్య బా ్యలె ట్ విధానం దా ్వరా ఎని ్నక జరుగుతుందన్నారు. ఈ సంఘంలో మహిళ రిజర్వ్‌డ్ స్థానాలు నిల్, ఎస్టీ, ఎస్సీ రిజర్ ్వడ్ స్థానాలు నిల్, జనరల్ స్థానాలు 9. ఎవరైనా ఎన్నికలలో పోటీ చేయవచ్చున్నారు. కిష్టాపురం గ్రామ పంచాయితీ కార్యాలయంలో 31వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నాం 1 గంట వరకు ఎన్నిక జరిగే సమయ ం అని తెలిపారు. 20, 21, 22 తేదీలలో కిష్టాపురం గ్రామపంచాయితీ కార్యాలయం నందు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నా ం 3 గంటల వరకు నామినేషన్ పత్రాలు దాఖలు చేయవచ్చున్నారు. నామినేషన్‌కు చెల్లించవలసి న రుసుము.. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు రూ.500లు, వెనుకబడిన తరగతులు రూ.750లు ఇతరులురూ.1000లు రుసుం చెల్లించాలన్నారు. 23న ఉదయం 11 గంటల తదుపరి నామినేషన్ పత్రాలు పరిశీలిస్తామ ని, అర్హులైన నామినేషన్ జాబితా అదే రోజు సాయంత్రం ప్రకటిస్తామనా ్నరు. 24వ తేదీన ఎవరైనా నామినేషన్ ఉపసంహరించుకోవచ్చున్నారు. ఉప సంహరణ తర్వాత తుది జాబితా 24వ తేదీన 5 గంటలకు ప్రకటిస్తామని తె లిపారు. అదే రోజున ఎన్నికల చిహ్నాంను గ్రామపంచాయితీ కార్యాలయంలో కేటాయిస్తామన్నారు. మొత్తం స్థానా లకు మించి నామినేషన్లు దాఖలు కాని సందర్భంలో ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థుల పేర్లను 24న సాయంత్రం వి డుదల చేస్తామనా ్నరు. పోటీ ఉండి ఎన్నికలు జరిగిన సందర్భంలో 31వ తేదీన పోలింగ్ ముగిసిన తదుపరి ఓట్లు లెక్కింపు చేసి ఎన్నికల ఫలితాలను ప్రకటించనున్నట్లు తెలిపారు. ఇట్టి ఎన్నికకు పోటీ చేయు అభ్యర్థులు రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, కుల ధృవీకరణ పత్రం, నామినేషన్ రుసుం పోటీ చేయు అభ్యర్థులు స్వయంగా ఎన్ని కల అధికారికి ఇవ్వాలన్నారు. పోటీ చేయు అభ్యర్థికి ఒక వ్యక్తి ప్రపోజర్‌గా లేదా సెకండరీగా ఉండాలన్నారు.

## ఖాతాదారులతో సర్వతోముఖాభివృద్ధికి ఏపిజివిబి తోడ్పాటు: మేనేజర్ దేవర గోపి

**మాడ్గులపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:**



ఖాతాదారుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పాటు అందించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాసబ్యాంకు వేములపల్లి బ్రాంచ్ మేనేజర్ దేవర గోపి అన్నారు. శనివారం మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామపంచాయతీలో నిర్వహించిన ఖాతాదారుల అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు బ్యాంకు నుంచి తీసుకున్న వ్యవసాయ రుణాలను ఏడాదిలోపు పునరుద్ధరణ చేసుకున్నట్లయితే కేవలం ఏడు శాతం వడ్డీ మాత్రమే చెల్లిసే ్త సరిపోతుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే వడ్డీమాఫీకి అర్హత పొందుతారన్నారు. ఏడాది లోపల వ్యవసాయ రుణాలు పునరుద్ధరణ చేసుకుని రైతులకు 14శాతం రెండింతలు వడ్డీ చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఖాతాదారుల వ్యక్తిగత, కుటుంబ, అవసరాలు, వ్యవసాయ వ్యాపార, అభివృద్ధికి తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అతి తక్కువ సమయంలో తక్కువ వడ్డీతో బంగారు అభరణాలపై ఋణం పొందడమే కాకుండా డిపాజిట్ మొత్తం అధిక వడ్డీ 6.20శాతం పొందవచ్చునన్నారు. ఖాతాదారుల స్వరతోముఖాభివృద్ధికే లక్ష్యంగా పనిచేస్తున్న ఎపిజివిబి సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ రవికిరణ్, క్యాషియర్ నర్మద, ఖాతాదారులు షేక్ మౌలాలి, గున్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, ఎరెడ్ల అంజిరెడ్డి, వల్లెపు వీరన్న, రాచూరి అంజయ్య, షేక్ షానూర్‌షాషా, జానిమియా, వల్లపుదాసు సత్యమయ్య, వెంకన్న, ప్రభాకర్, నన్నెబోయిన మల్లయ్య, అచ్చయ్య, బొడ్డు చిన్నలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి: పాదూరి శశిధర్‌రెడ్డి

**వేములపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:**



ఇటీవల వాతావరణ మార్పుల కారణంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున ్న వర్షాల కారణంగా మండలంలో వివిధ గ్రామాలలో బోర్ల కింద వరిసాగు చేసిన రైతాంగం 10రోజుల్లో పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షాలతో పంట నీట మునగడంతో తీవ్రనష్టం జరిగిందని రైతు సంఘం జిల్లా నాయకులు పాదూరి శశిధర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో వర్షాల కారణంగా నీటమునిగి నేలవాలిన వరి పంటపొలాలను ఆయన స్థానిక రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలతో కోత దశలో ఉన్న పొలాలు నెలవారడం జరిగిందని బ్యాంకర్లు రుణాల రీషెడ్యూల్‌తో రెన్యూవల్ చేసినటువంటి రైతాంగానికి ఇన్సూరెన్స్ కట్ చేయడం జరిగిందని ఇన్సూ ్సరెన్స్ చేసినటువంటి రైతాంగాన్ని క్షేత్రస్థాయిలో రెవిన్యూ, వ్యవసాయ అధికారులు సర్వే చేసి రైతు వారిగా ప్రభుత్వం నుంచి నష్టపరిహారం ఇప్పించాలని కోరారు. బ్యాంకర్లు రైతుల వద్ద ఇన్సూరెన్స్ డబ్బులు తీసుకుని ఇన్సూరెన్స్ కంపెనీలను బాగు చేస్తున్నటువంటి పరిస్థితి ఉన్నందున రాష్ట్రవ్యాప్తంగా రైతు సంక్షేమనిధి ఏర్పాటు చేసి ప్రకృతి వైపరీత్యాల ద్వారా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్, తిమ్మారెడ్డిగూడెం రైతులు మేకల చలపతిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు దేశిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, తండు కోటేష్, సందీప్, సీపీఎం నాయకులు కొండల్, కొండ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

**కొండమల్లేపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త**




మాజీ రాష్ట్రపతి, భారతరత్న, శాస్త్రవేత్త అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలోని ఇడ్పీ ఉన్నత పాఠశాల, అంబేద్కర్‌చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మంద సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఒక సామాన్య కుటుంబ నుంచి పెద్ద శాస్త్రవేత్తగా ఎలా ఎదిగారో మీరు కూడా అలాగే ఎదిగి దేశాని పేరు ప్రఖ్యాతలు తెవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చెరుపల్లి శ్రీనివాసులు, ఎబినైజర్, కోర్ర లోక్యానాయక్, సముద్రాల శ్రీనివాస, కె.వెంకటేశ్వర్లు, నల్లా నర్సింహ, సరస్వతమ్మ, కళమ్మ, నాగేంద్రమ్మ, శ్రీవతిరావు, అక్కిరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, ఎం.డి.హజాల్ అలీ, చంద్రయ్య, సూర్య, సైదానాయక్, దయాకర్, సీతారాం నాయక్, నాగరాజు, ఈదయ్య, ఏడే నర్సింహరావు, లక్ష్మయ్య, నర్సింహచారి, సౌజన్య, రమాదేవి, ఉమామహేశ్వరి, మంజుల, రమావత్ సేనానాయక్, మండల అధ్యక్షుడు ప్రసాద్, కార్యదర్శి సాయిరాం సబ్యులు బన్ని, రాహూల్, గణేష్, హనుమంతు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాములునాయక్ సేవలు మరువలేనివి

**ఎమ్మెల్యే రవీంద్రకుమార్**
**కొండమల్లేపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త**



రాములునాయక్ సేవలు మరువలేనివని దేవరకొండ ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని చెన్నారం గ్రామపంచాయతీలోని ఏపూరు తండాకు చెందిన టీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు రమావత్ తులసీరాం నాయక్ తాతా రమావత్ రాములు నాయక్ విగ్రహాన్ని దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాములు నాయక్ టీఆర్ఎస్ పార్టీలో చురుకుగా పాల్గొంటు తండాలోని సమస్యల పరిష్కారాని కృషి చేశారన్నారు. ఈకార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్ గౌడ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్, మేకల శ్రీనివాస్ యాదవ్,, మాడ్గుల యాదగిరి, రమావత్ బీంసింగ్ నాయక్, రమావత్ శ్రీను నాయక్, రమావత్ లాలునాయక్, రాములు నాయక్ పాల్గొన్నారు.